**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


విజయవాడ,
తేది : 3 జూన్, 2020.

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. – **జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఇసుక సరఫరాలో అక్రమాలను అరికట్టే చర్యలు చేపట్టాలని, భవన నిర్మాణ కార్మికుల ఉపాధికి తోడ్పడాలని కోరుతూ...**

ఆర్యా!

భవన నిర్మాణ కార్మికులకు ఇప్పుడు కరోనా విపత్తు కారణంగా మూడు నెలలకు పైబడి పనులు లేవు. ఇసుక సరఫరా లేక ఆ ఉన్న ఉపాధి కూడా అవకాశం లేకుండా పోయింది.

ప్రభుత్వ ఇసుక పాలసీ సంక్షోభంలో పడింది. గతంలో 5 నెలల పాటు ఇసుక సరఫరా చేయలేదు. సామాన్యులకు ఆన్‌లైన్ బుకింగ్ అందుబాటులో లేదు. గతం కంటే ధరలు ఇప్పుడు అధికంగా ఉన్నాయి. ఇళ్ళ నిర్మాణం చేపట్టినవారికి ఇసుక దొరకని పరిస్థితి నెలకొన్నది. దొరికినా నాసిరకం ఇసుక సరఫరా జరుగుతున్నది. ఇసుక రీచ్‌ల నుండి లోడింగ్ అయిన తరువాత వినియోగదారుడి వద్దకు చేరేలోపు దాని పరిమాణం కూడా తగ్గుతున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా వినియోగదార్లు తీవ్రంగా నష్టపోతున్నారు. పనులు కోల్పోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలు దీనివల్ల వీధిన పడుతున్నాయి. దీనికి తోడు కరోనా నిర్మాణరంగాన్ని కోలుకోలేని దెబ్బతీసింది. భవన నిర్మాణ రంగంపై ఆధారపడిన పలు వ్యాపారాలు మూతపడ్డాయి.

ఇసుక మాఫియాను అరికట్టి రాష్ట్రంలో ఇసుక సరఫరాకు ప్రభుత్వం తగు చర్యలు తీసుకొని సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండే ధరలు అమలు చేయాలని కోరుతున్నాము.

అభివందనములతో...

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి